





"దేవుడెక్కడా..దేవుడెక్కడా
అని దేవులాడేవాడే దేవుడు"
..బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"నా శక్తియుక్తులన్నీ పణంగా పెట్టాను..
నేను నా పని సంపూర్ణంగా చేశాను అని
ఆఖరి క్షణాలలో మనం చెప్పుకోగలగాలి
అంతేకానీ, ఆఖరి క్షణాలలో
నేను అది చేసి ఉంటే బాగుండు..
ఇది చేసి ఉంటే బాగుండు..
అనేటువంటి భావాలు ఉండకూడదు..
అలా ఉండకూడదు అంటే...,
జీవించి ఉన్నప్పుడు ఎంతో దీక్షగా
ధ్యానం చేస్తూ.. ఆ ధ్యానాన్ని చెబుతూ..
జ్ఞానం సంపాదించుకుంటూ..
ఆ జ్ఞానాన్ని బోధిస్తూ ఉంటే..
నిజంగా జన్మ సఫలమైనట్లే..
దానికి భిన్నంగా చేస్తే..
అది ఆశ్చర్యకరమైన విషయమే"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"మానవులలో ఉన్న చెడు ఏమిటంటే
ఓర్పు, సహనం లేకపోవడం"
"రమణ మహర్షిని చిన్న వయసులో
రాళ్లతో కొట్టినా లెక్క చేయలేదు"
"రామకృష్ణ పరమహంసను చుట్టూ ఉన్నవాళ్లు
ఎన్ని రకాల బాధలకు గురి చేసినా
పట్టించుకోలేదు"
"జీసెస్ కు శిలువ వేసినా
ఓర్పును కోల్పోలేదు"
మహమ్మద్ ను ఊరూరా వెళ్లగొట్టినా
సహనాన్ని కోల్పోలేదు"
"అటువంటి ఓర్పు, సహనం కలిగినవారే
చివరకు బ్రహ్మంగా నిలబడతారు..
దీనినే తితీక్ష అంటారు"



"మన జన్మ ప్రణాళికను
మనం ప్రతిక్షణం గుర్తుంచుకోవాలి"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"సత్యం కోసం వచ్చినవాళ్ళం
ఆ సత్యాన్ని తెలుసుకోకుండా వెళ్లిపోవడమే
ఆశ్చర్యకరమైన విషయం"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"ఏ పనులు చేస్తున్నప్పుడు
అంతరంలో ఉన్న ఆత్మ
క్షోభ పొందుతూ ఉంటుందో
అటువంటి పనులు చేయడానికి
మనం ఈ భూమి మీదకు రాలేదు"
.. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"భగవంతులం అయి ఉండి
ఒక ప్రణాళిక రచించుకొని వచ్చి
రసాభాస చేసుకోవడమే
ఆశ్చర్యకరమైన విషయం"
...బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"ఆనందంగా జీవించడం కోసం వచ్చినవాళ్ళం
ఆనందాన్ని వదిలిపెట్టి..
ఏడిపిస్తూ ఏడుస్తూ వెళ్ళిపోవడమే
ఆశ్చర్యకరమైన విషయం"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ


"ఈ భూమి మీదకు వచ్చాక
కోళ్లను.. మేకలను.. చేపలను చంపి..
బతకడమే ఆశ్చర్యకరమైన విషయం"
.. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ


"తాను కష్టాల్లో ఉన్నా.. నష్టాల్లో ఉన్నా..
ఎదుటివాళ్లు అవమానిస్తూ ఉన్నా..
రాళ్లు వేస్తున్నా...
"నా పని నేను చేస్తున్నాను" అనే సంతృప్తితో
తన పని ముగియగానే
ఈ భూలోకం నుండి నిష్క్రమిస్తారు"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
designed by freepik.com


"సృష్టిలో పంచితే పెంచబడుతుంది
దాచుకుంటే దోచుకోబడుతుంది"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ


"ఆకలి ఉంటే భోజనం చెయ్యాలి..
అజ్ఞానం ఉంటే ధ్యానం చెయ్యాలి"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ




నవరాత్రులు - అంతరార్థం
"పగలు చేసే కుంకుమ పూజ కాదు..
9 రాత్రులలో చేసే విశేషమైన ధ్యానమే
నవరాత్రి ఉత్సవం అంతరార్థం"
"మొదటి మూడు రాత్రులు ధ్యానం చేస్తే
పార్వతి దేవి అనుగ్రహంతో శక్తివంతులం అవుతాం"
"రెండవ మూడు రాత్రులు ధ్యానం చేస్తే..
లక్ష్మీదేవి అనుగ్రహంతో..ఏది కోరుకున్నా వస్తుంది"
"మూడవ మూడు రాత్రులు ధ్యానం చేస్తే..
సరస్వతి దేవి అనుగ్రహంతో జ్ఞానిగా, బ్రహ్మజ్ఞానిగా ఎదుగుతాం"
విజయదశమి
శుభాకాంక్షలు
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
"నవరాత్రుల సందేశం"




## బాలా త్రిపుర సుందరీదేవి - అంతరార్థం


బాల అంటే అతి చిన్న పాప..అంటే బాలాత్మ అని అర్థం
త్రిపుర అంటే మూడు పురాలు.. అంటే సూక్ష్మ, స్థూల, కారణ దేహాలు..
"బాల త్రిపుర సుందరి" అంటే, బాల ఆత్మగా ఈ మూడు దేహాలలో విస్తారంగా
తిరుగుతూ ఈ మూడు దేహాలకు శక్తినిస్తుంది..
కానీ, జ్ఞానం ఇంకా పూర్తిగా అంకురించదు..
ఎందుకంటే బాలాత్మగా ఇంకా నేర్చుకునే స్థితిలోనే ఉంటుంది కాబట్టి..


గాయత్రీ దేవి
విశ్వామిత్రుడు ధ్యానం ద్వారా శక్తిని పొంది
శ్రీరాముడికి గాయత్రీ మంత్రాన్ని చెప్పడం జరిగింది..
"ఈ సకల జీవకోటికి శక్తిని ఇచ్చే ఆ పరమాత్మను ప్రార్థించి మేము
ఆ శక్తిని పొందుతాం" ఇది గాయత్రీ మంత్రం అంతరార్థం..
అప్పుడే "నేను శరీరం కాదు.. ఆత్మను" అని తెలుసుకుంటాం
"మనం కూడా ఆ పరమాత్మ దగ్గర నుండి వచ్చే అంతటి శక్తిని,
ధ్యానం ద్వారా పొంది.. ఆ శక్తిని అందరికీ పంచాలి.."
ప్రతి ఒక్కరూ గాయత్రీ దేవిలా ఉండగలగాలి..
ఇది గాయత్రీ దేవి అందించే సందేశం"



అన్నపూర్ణ దేవి సందేశం
స్థూల (భౌతిక)శరీరం వృద్ధి చెందాలంటే భోజనం అవసరం..
మిగతా శరీరాలు వృద్ధి చెందాలంటే జ్ఞానం అవసరం..
స్థూల శరీరానికి భోజనం ఎంత అవసరమో,,,
మిగతా శరీరాలకు జ్ఞానం అంత అవసరం..
భోజనం అందరికీ పంచిపెడితే "అన్నపూర్ణ" అని పిలుస్తారు..
అలాగే, మనం పొందిన జ్ఞానాన్ని.. అందరికీ పంచి
మనం "అన్నపూర్ణ" కావాలి అనేది సందేశం"


శాకాంబరీ దేవి
"మనం ఎదగాలి... దైవంగా మారాలి
సాధన కుదరాలి.. జ్ఞానం పెరగాలి అంటే
శాకాహారమే తీసుకోవాలి...
అందుకే, ఈరోజు అమ్మవారిని
కూరగాయలతో అలంకరిస్తారు..
అంటే, "ప్రతి ఒక్కరూ శాకాహారిగా ఉండాలి"
అనేది శాకంబరీ దేవి అవతారం యొక్క అంతరార్థం"


లలిత త్రిపురసుందరి దేవి
"లలిత త్రిపుర అంటే మూలాధారంలో ఉన్న శక్తి..
మూడు పురాల (శరీరాల)లో తిరుగుతుంది..
సాధన చేసి మూలాధారంలో ఉన్న శక్తిని నెమ్మదిగా
బయటకు తీసుకువస్తే.. లలితా దేవి శక్తులు అయిన
ఇచ్చా శక్తి.. క్రియా శక్తి.. జ్ఞాన శక్తి మనకు వస్తాయి..అంటే
అంటే "శ్వాస మీద ధ్యాస ధ్యానం" చెయ్యడం ద్వారా
లలితా దేవి శక్తులు మనం పొంది
"లలితా త్రిపుర సుందరీ దేవిగా" మారుతాము"



శ్రీ మహాలక్ష్మి దేవి
అవతార రహస్యం
"అమ్మవారికి ఒక చేతిలో కలువ పువ్వు..
మరో చేతిలో సంపదలు ఉంటాయి..
బురదలో పుట్టిన కలువ పువ్వు.. ఎలా బురదను అంటించుకోదో..
అలాగే మన చుట్టూ పరిస్థితులు ఎలా ఉన్నా..
మనం వాటిని పట్టించుకోకుండా ధ్యాన సాధన చేస్తే..
అప్పుడు సమస్త సంపదలు.. అష్టలక్ష్మిలు మనకు వశమవుతాయి..
"ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస"



సరస్వతి దేవి
అవతార రహస్యం
"ధ్యానానికి, బ్రహ్మజ్ఞానానికి ప్రతీక సరస్వతీదేవి..
సరస్వతి దేవి హంస వాహిని...హంస అంటే "శ్వాస మీద ధ్యాస"
సరస్వతి దేవి చేతిలో ఉన్న వీణలో ఉన్న తీగలే
మన శరీరంలో ఉన్న నాడులు..
శ్వాస మీద ధ్యాస పెడితే శక్తిని పొంది..
సుస్వరాలను పలికిస్తుంది.."
"ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస"


# దుర్గా దేవి





## అవతార రహస్యం


"ఆరోగ్యం.. ఐశ్వర్యం.. జ్ఞానం ఇవన్నీ పొందినా
దానికి ముందు మనం ధ్యానంలో శక్తిని,, జ్ఞానాన్ని పొందుతాం..
తరువాత ఎక్కడైతే హింస జరుగుతుందో.. అధర్మం ఉంటుందో..
అజ్ఞానం ఉంటుందో దుఃఖం ఉంటుందో వాటన్నింటినీ
రూపుమాపడానికి మనం ప్రయత్నించాలి..
"జ్ఞానం లేకపోతే దుఃఖం వస్తుందని.. ఆ దుఃఖం పోవాలంటే,
"శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేసి.. జ్ఞానం పొందాలని..
ఆ జ్ఞానాన్ని అందరికీ అందించి..దుర్గా దేవి లాగా తయారు కావాలి"


**"ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస"**



మహిషాసుర మర్దిని
అవతార రహస్యం
"బయట ఉన్న రాక్షసుడిని చంపడం కాదు...
మన లోపల అరిషడ్వర్గాల
(కామ..క్రోధ..లోభ..మోహ..మద..మాత్సర్యం) రూపంలో ఉన్న
రాక్షసుడిని సమూలంగా నాశనం చెయ్యగలిగితేనే
మనం దేవతలుగా మారుతాం..
ఇదే "మహిషాసుర మర్దిని" అవతార రహస్యం..
అందుకు "శ్వాస మీద ధ్యాస" ధ్యానం ఒకటే మార్గం"
"ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస"


రాజరాజేశ్వరి దేవి
అవతార రహస్యం
"అన్ని సాధించినప్పుడు ఆనందం.. తృప్తి.. హాయి
ఇవన్నీ మనకు వస్తాయి..
అప్పుడు మనం "అహం బ్రహ్మాస్మి" స్థితిలో ఉంటాం..
అందరికంటే గొప్పగా ఉండగలుగుతాం..
అప్పుడే రాజరాజేశ్వరి దేవి లాగా తయారవుతాం.."
"ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస"



"తన పాదాలను పట్టుకుంటే
కన్నేర్రజేసే పత్రి మారాజు..
తన పదాలను పట్టుకోమని
బుజ్జగిస్తారు"



"ఆత్మజ్ఞాని శరీరాన్ని
పుణ్యక్షేత్రాలకు తీసుకవెళ్ళడు
ఆత్మను దర్శించడానికి
'శ్వాస మీద ధ్యాస' ధ్యానం ద్వారా
శరీరంలోకి వెళ్తాడు"
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



"ఆధ్యాత్మిక విద్య లేనివాడు పశువు..
ఆధ్యాత్మిక విద్య ఉన్నవాడు పశుపతి..
పశువును పశుపతిగా మార్చేది ఆధ్యాత్మిక విద్య"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"నీ మాట నీకైనా ఉపయోగపడాలి..లేదా,
నీ ప్రక్క వారికైనా ఉపయోగపడాలి..
ఉపయోగం లేని మాట ఒక్కటి కూడా
నీ నోటి నుండి రాకూడదు"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస
"మన దశ, దిశ మార్చుకోవాలంటే
విశ్వంలో విశ్వాసానికి మించిన
రూపాంతరీకరణ లేదు"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"ఒక మనిషికి సాధ్యమైంది..
ప్రతీ మనిషికి సాధ్యమవుతుంది"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"అనునిత్య సాధన చేసేవారు
ఎప్పుడూ ఆధ్యాత్మికతలో ఉంటారు..
అటువంటివారు తమ జీవితాలలో
ఇహపర లోకాలలో లాభాలు పొందుతారు..
మెల్లిమెల్లిగా జ్ఞాన సంపన్నులవుతారు"
...బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"తప్పులు చెయ్యనివాడు గొప్పవాడు కాదు..
తప్పులు సరి చేసుకునేవాడు గొప్పవాడు..
తప్పులు ఒప్పుకునేవాడు కూడా గొప్పవాడే..
శిష్యుల తప్పులను నిర్మొహమాటంగా
చెప్పేవాడే సద్గురువు.."
....బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"కనిపించే జీవితంలో
అపజయాలతో అధికంగా కృంగిపోతే
అప్పుడే అది మనకు
నిజమైన అపజయమవుతుంది..
ఆధ్యాత్మిక ఎదుగుదలకు
మనం పునరంకితమైతే
అప్పుడు అది నిజమైన
విజయంగా భాషిస్తుంది"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస


"కనిపించే జీవితంలో విజయాలు వచ్చినప్పుడు
అహంకారరాహిత్యం అన్న సుగుణాన్ని
అభ్యాసం చేయడం నేర్చుకోవాలి"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
PMC



"బ్రహ్మర్షి" తటవర్తి వీరరాఘవరావు గారు
"ప్రత్యర్థుల నేర్పరితనాన్ని కూడా
అభినందించగల సుగుణాన్ని
సంతరించుకోగలిగితే.. మరి అంతకన్న
గొప్ప అంతరంగ విజయం
అన్నది ఉండబోదు"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ...



"బ్రహ్మర్షి" తటవర్తి వీరరాఘవరావు గారు
"కనిపించే జీవితంలో..
విజయాలు కలిగినప్పుడు..
కళ్ళు నెత్తికెక్కితే..
అప్పుడు అది మనకు
నిజమైన అపజయమవుతుంది"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"ఈ జీవిత ప్రయాణంలో
ఎవరైనా ఎక్కువగా నష్టపోయేది
మాంస భక్షణ చెయ్యడం వల్లనే..
కాబట్టి,
ముందు మాంస భక్షణ మానివెయ్యాలి"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ





బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
తాపత్రయం అంటే... ?
"తాపం అంటే దుఃఖం..త్రయం అంటే మూడు
ఈ త్రివిధ దుఃఖాలే తాపత్రయాలు
1. ఆధ్యాత్మిక తాపం:
అర్షడ్వర్గాల ద్వారా మనకు కలిగే బాధలు..
90 శాతం బాధలు వీటి నుండే వస్తాయి
2. ఆదిభౌతిక తాపం:
ఇతర ప్రాణకోటి వలన కలిగే బాధలు..
మరియు మన ప్రమేయం లేకుండా ఇతరుల
అజ్ఞాన, అక్రమ చర్యల వలన కలిగేవి..
9 శాతం బాధలు వీటి నుండి వస్తాయి..
3. దైవిక తాపం:
ప్రకృతి సహజమైన మార్పుల వలన
కలిగే బాధలు.. అంటే, అతివృష్టి, అనావృష్టి,
సునామి వంటివి.. ఇవి ఒక శాతం ఉంటాయి
"బద్ధ పురుషులకు ఈ తాపత్రయాలు ఉంటాయి..
ముక్త పురుషులకు ఈ తాపత్రయాలు ఉండవు..
ఈ తాపత్రయాలు లేని స్థితే ముక్తస్థితి"


"నాకు తినడానికి
ఆహారం లేకపోయినా పరవాలేదు కానీ,
నా శక్తిని హీనపరిచే ఎటువంటి ఆహారం
నేను తీసుకోను"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
designed by freepik



ఆత్మజ్ఞాని
"మరణించక ముందే మరణిస్తాడు..
అంటే, మరణించిన తరువాత
ఏమి జరుగుతుందో..
మరణించక ముందే తెలుసుకోవడం"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



PMC
"సంకల్ప శుద్ధి ఉంటేనే..
సంకల్ప సిద్ధి కలుగుతుంది"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



ఎవరు పిరమిడ్ మాస్టర్స్ అంటే..?
శాకాహారమే తమ మతంగా..
ధ్యానమే తమ వృత్తిగా..
పిరమిడ్స్ తమ దేవాలయాలుగా..
ఆత్మశాస్త్రమే తమ అజెండాగా..
బుద్ధత్వమే తమ ఆకాంక్షగా..
వినయమే తమ వారసత్వంగా..
ధ్యాన ప్రచారమే తమ సంతోషంగా..
శ్వాసే తమ గురువుగా..
సత్యమే తమ మౌలిక ఆనందంగా..
ఆత్మ పట్ల విశ్వాసమే తమ సందేశంగా..
మిత్రుత్వమే తమ స్వభావంగా..
నిరాడంబరతే తమ ప్రకృతిగా..
సకల ప్రాణకోటి
తమ పిరమిడ్ కుటుంబంగా భావిస్తారో..
అటువంటి వారే పిరమిడ్ మాస్టర్స్"
..బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"మాయకు వశమైనవాడు
మానవుడు..
మహా అనుభవాలు ఉన్నవాడు
మహానుభావుడు..
మహా ఆశయాలు ఉన్నవాడు
మహాశయుడు"
...బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
SAKO


"మనసు మన అధీనంలో ఉంటే
బుద్ధం శరణం గచ్ఛామి..
మనసు ఆధీనంలో మనం ఉంటే
యుద్ధం శరణం గచ్ఛామి..
అందుకే, ధ్యానం శరణం గచ్ఛామి"



"అదిగో పత్రీజీ..
అఖండ భరత జాతి కన్న మరో గురూజీ..
శాకహార సంగ్రామమే న్యాయమని..
సకలప్రాణకోటికది స్వర్గమని..
ప్రతి మాస్టర్ ఒక సైనికుడై..
ప్రతి ప్రాణిని రక్షించాలని..
శాకహారం జైహింద్ అని చాటాడు...
గగన సిగలకెగసి ధ్రువతారై నిలిచాడు..
హాట్సాఫ్.. హాట్సాఫ్.. సుభాష్ పత్రి సార్..
హాట్సాఫ్.. హాట్సాఫ్.. సుభాష్ పత్రి సార్..
పత్రీజీ కలలు కన్న శాకహారం..
సాధించే సమరంలో జ్ఞాన జ్యోతులై వెలిగిన.
ధ్రువ తారల కన్నది నా దేశం..
చరితార్థుల కన్నది నా భారతదేశం..నా దేశం"



"ఆలోచన
మనసుకు సంబంధించినది
అనుభవం
ఆత్మకు సంబంధించినది
మనసు నుండి అనుభవాలు రావు
ఆత్మ నుండి ఆలోచనలు రావు"
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



PMC
"కోరి సాధించ రాదు.
కోరక వచ్చింది కాదనరాదు.
వస్తుంటే వస్తుందని సంబరపడరాదు.
పోతుంటే పోతుందని బాధపడరాదు.
అదే బ్రహ్మజ్ఞాని లక్షణం"
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



"అద్దం మీద చిన్న మరక ఉంటేనే
నీ ముఖం స్పష్టంగా కనపడలేనప్పుడు
నీ మనసును ప్రపంచంలోకి తిప్పి
ఎన్నో మరకలను పోసుకున్నాక
ఆత్మ అనే సత్యాన్ని ఎలా దర్శించగలవు..?
కానీ, ఆ మనసును ఆత్మవైపు తిప్పితే
సత్శీలం.. సత్సంకల్పం... సత్య దర్శనం
కలుగుతాయి"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"అందరి దగ్గర ఉన్నది..మనది
మన దగ్గర ఉన్నది.. అందరిదీ
ఇదే రామ రాజ్యం అంటే"
"జగద్గురు పత్రీజీ"



"నాటి గౌతమ బుద్ధుడి నుండి
నేటి మైత్రేయ బుద్ధుడి వరకు
అందించిన సందేశం ఒక్కటే..
అదే "జీవహింస మహా పాపం"
అందుకే,
మీరు జీవించాలంటే...
వాటిని జీవించనివ్వండి"



"భ్రమలో ఉన్న నువ్వు
భ్రమను రూపుమాపితే
నువ్వే బ్రహ్మం అవుతావు
ఆ భ్రమను వీడే విధానమే
శ్వాస మీద ధ్యాస ధ్యానం"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"That is Pyramid Master"
"అన్ని పాములు,అన్ని నిచ్చెనలు దాటి
పరమపద సోపాన పటంలో
పైన ఉన్న వాడే పిరమిడ్ మాస్టర్
క్రిందికి దిగడానికి అక్కడినుండి
పాములు కానీ, నిచ్చెనలు కానీ ఉండవు"
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"
Pixiz



"స్వర్గీయ" నందా ప్రసాద్ గారు
"జగద్గురు" పత్రీజీ
"మహాభారత యుద్ధంలో
అభిమన్యుడు ఎలాంటివాడో
ధ్యాన జగత్ యుద్ధంలో
నంద ప్రసాద్ అలాంటి వాడు
అంత చక్కగా యుద్ధం చేసి
యుద్ధ రంగం నుండి నిష్క్రమించాడు
ఒక లోకం వదిలి వేసి
మరో లోకంలోకి ప్రవేశం
అనంతమైన ఆత్మ ప్రయాణం
అంతం లేని ప్రయాణం
ఉండడం.. పోవడం.. మీ నిశ్చయం
★★★★★★యదా ఇచ్ఛసు తథాకురు★★★★★★
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



"కృష్ణుడు అంటే ధ్యానం
కురుక్షేత్రంలో అర్జునుడు
కృష్ణుడు (ధ్యానం)ను
కోరుకున్నాడు కానీ లాభాలను కాదు
అర్జునుడు ధ్యానం (కృష్ణుడు) ను
కోరుకున్నాడు కాబట్టి యుద్ధంలో గెలిచాడు
పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ
ధ్యానంను అందిస్తుంది కానీ లాభాలను కాదు
ధ్యానం కోసమే ధ్యానం చేయాలి
కానీ, లాభాల కోసం కాదు"
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"
Pixiz



"పేరు బికారి.. దారి ఎడారి..
బహుదూరపు బాటసారి
శ్వాసతో చేసెను సవారి..
జగత్ అంతా చుట్టిన విహారి..
ధ్యాన యాత్రలో
మోగించెను విజయభేరి..
అలుపెరగని శ్వాసహారి..
సేద తీరుతున్న శాకహారి..
"బ్రహ్మర్షి పరమాత్మ పత్రి" గారి
జీవితం.. ఆదర్శమే కదా...
అందరికీ మరి"


"ఆత్మజ్ఞాని శరీరాన్ని
పుణ్యక్షేత్రాలకు తీసుకవెళ్ళడు
ఆత్మను దర్శించడానికి
'శ్వాస మీద ధ్యాస' ధ్యానం ద్వారా
శరీరంలోకి వెళ్తాడు"
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



"ఏది ఉంటే
ఇంకేమీ అక్కర్లేదో.
ఏది లేకపోతే
ఇంకేవీ ఉపయోగపడవో.
అదే ధ్యానం.
ఆరోగ్యానికి మూలం ఆనందం.
ఆనందంగా ఉండాలంటే ధ్యానం చేయాలి.
ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస"
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"
Pixiz



"సురులు కాని వారు అసురులు
సత్యం.. ధర్మంలో ఉండేవారు సురులు
అసత్యం.. అధర్మంలో ఉండేవారు అసురులు"
"డా. బ్రహ్మర్షి.. పితామహ పత్రీజీ"



"హిందువుగా, ముస్లింగా, క్రిష్టియన్ గా
ఆస్తికుడిగా, నాస్తికుడిగా జన్మించినప్పటికీ
ఒక మాస్టర్ గా మరణించాలి"
"డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"


"కర్మ చేయకుండా
ఫలితం ఆశించేవాడు
పరమ మూర్ఖుడు..
కర్మ చేస్తూ ఫలితం ఆశించని వాడు
పరమ విజ్ఞుడు.."
..."డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"
Pixiz



"సాష్టాంగ నమస్కారం"
"స+అష్ట+అంగ+నమస్కారం..
అష్ట అంగాలు అంటే..
రెండు కాళ్ళు.. రెండు చేతులు..
ఒక తల.. ఒక మొండెం..
మనసు..బుద్ధి అన్నీ కలిపి 8 అంగాలు..
తనువు, మనసు,బుద్ధితో నమస్కరిస్తూ..
సత్ జనులతో సాంగత్యం చేస్తే..
ఆత్మ జ్ఞానం వస్తుంది.."
...."డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"
Pixiz



"కర్మ చేయకుండా
ఫలితం ఆశించేవాడు
పరమ మూర్ఖుడు..
కర్మ చేస్తూ ఫలితం ఆశించని వాడు
పరమ విజ్ఞుడు.."
..."డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"
Pixiz



"మధ్యే మార్గం"
"పగలంతా ప్రాపంచికం..
రాత్రంతా ఆధ్యాత్మికం..
ఏదైతే సామాన్యులకు రాత్రో..
అది యోగికి పగలు..ఎందుకంటే
రాత్రంతా ఆత్మతో మేల్కొని ఉంటాడు..
దాని పేరు ధ్యానం..
పగలంతా మాయా ప్రపంచం..
ఎవరైతే రాత్రి ధ్యానంలో ఉంటారో..
వారే నిజమైన ప్రపంచంలో ఉంటారు..
పనికిరాని చెత్త అంతా తీసి వేసేది ధ్యానం..
చెత్త పోయి తర్వాత మిగిలేది జ్ఞానం..
ఇదే మధ్యే
"డా.బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



"ఈ భూమి మీదకు
ఎంతో మంది యోగులు వచ్చారు
యోగులుగానే వెళ్ళిపోయారు
కానీ, యోగిగా వచ్చి
యోగులను తయారు చేస్తున్నవారు ఒక్క
"జగద్గురు.. బ్రహ్మర్షి.. పితామహ పత్రీజీ" మాత్రమే"



"మనసు మన ఆధీనంలో ఉంటే..
బుద్ధం శరణం గచ్ఛామి..
మనసు ఆధీనంలో మనం ఉంటే..
యుద్ధం శరణం గచ్ఛామి"



"ఆ "పరబ్రహ్మ" ఆడించే నాటకంలో
"అపర ధ్యాన బ్రహ్మ" ఆడే నాట్యం"



ఎవరు పిరమిడ్ మాస్టర్స్ అంటే..?
శాకాహారమే తమ మతంగా..
ధ్యానమే తమ వృత్తిగా..
పిరమిడ్స్ తమ దేవాలయాలుగా..
ఆత్మశాస్త్రమే తమ అజెండాగా..
బుద్ధత్వమే తమ ఆకాంక్షగా..
వినయమే తమ వారసత్వంగా..
ధ్యాన ప్రచారమే తమ సంతోషంగా..
శ్వాసే తమ గురువుగా..
సత్యమే తమ మౌలిక ఆనందంగా..
ఆత్మ పట్ల విశ్వాసమే తమ సందేశంగా..
మిత్రుత్వమే తమ స్వభావంగా..
నిరాడంబరతే తమ ప్రకృతిగా..
సకల ప్రాణకోటి
తమ పిరమిడ్ కుటుంబంగా భావిస్తారో..
అటువంటి వారే పిరమిడ్ మాస్టర్స్"
..బ్రహ్మర్షి పితామహ పత్రీజీ


"ఎన్నో సమాధానాలు దొరికినా..
ఇంకా కొన్ని సంశయాలు ఉన్న స్థితే
"సవికల్ప సమాధి స్థితి"
....బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"మనం గురువు కోసం తపిస్తూ ఉంటే..
ఆ గురువే మనకు ఎదురు వస్తారు"
"బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



"నేను వచ్చిన పని పూర్తయింది..
ఇక మీరు కొనసాగించండి"



PMC
"నేను చెప్పాల్సింది అంతా చెప్పాను..
ఇంక చెప్పడానికి ఏమీ లేదు..
ఇక మీరు కొనసాగించాలి"
.. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
తాపత్రయం అంటే...?
"తాపం అంటే దుఃఖం..త్రయం అంటే మూడు
ఈ త్రివిధ దుఃఖాలే తాపత్రయాలు
1. ఆధ్యాత్మిక తాపం:
అర్షడ్వర్గాల ద్వారా మనకు కలిగే బాధలు..
90 శాతం బాధలు వీటి నుండే వస్తాయి
2. ఆదిభౌతిక తాపం:
ఇతర ప్రాణకోటి వలన కలిగే బాధలు..
మరియు మన ప్రమేయం లేకుండా ఇతరుల
అజ్ఞాన, అక్రమ చర్యల వలన కలిగేవి..
9 శాతం బాధలు వీటి నుండి వస్తాయి..
3. దైవిక తాపం:
ప్రకృతి సహజమైన మార్పుల వలన
కలిగే బాధలు.. అంటే, అతివృష్టి, అనావృష్టి,
సునామి వంటివి.. ఇవి ఒక శాతం ఉంటాయి
"బద్ధ పురుషులకు ఈ తాపత్రయాలు ఉంటాయి..
ముక్త పురుషులకు ఈ తాపత్రయాలు ఉండవు..
ఈ తాపత్రయాలు లేని స్థితే ముక్తస్థితి"



మానవ జన్మలో నాలుగు రకాల సుఖాలు
1. ఇహలోక సుఖం:
విలాసవంతమైన జీవితం కోసం కష్టపడతారు
2.పరలోక సుఖం:
స్వర్గ సుఖాల కోసం పుణ్య కార్యాలు చేస్తారు
3. పరాత్పర సుఖం:
ఉపాసన మార్గంలో ఉంటూ దేవతను ఆరాధిస్తారు
4. పరమాత్మ సుఖం:
ఆత్మజ్ఞానం..బ్రహ్మజ్ఞానం పొందితే పరమాత్మ సుఖం పొందగలుగుతారు



"ఏ లోకంలోనైనా.. ఏ కాలంలోనైనా
ఏ పరిస్థితిలోనైనా.. స్వప్రయత్నం ద్వారానే
ఒక్క అంగుళమైనా మనల్ని మనం జరుపుకునేది..
మనల్ని మనం ఉద్ధరించుకునేది_
...బ్రహ్మర్షి పితామహ పత్రీజీ


"ఆనందంగా ఉండడానికి
ఆస్తులు, అంతస్తులు అవసరంలేదు..
ఆత్మజ్ఞానం ఉంటే చాలు"



ఆనాపానసతి (శ్వాస మీద ధ్యాస)
ధ్యానం అనేది....
"కామధేనువు.. కల్పతరువు..
అల్లావుద్దీన్ అద్భుతదీపం..
శమంతకమణి..అమృతకలశం..
ఐరావతం.. వజ్రాయుధం..
అక్షయపాత్ర లాంటిది"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"భ్రమను వీడితే.... బ్రహ్మం అవుతావు"



"పేరు బికారి.. దారి ఎడారి..
బహుదూరపు బాటసారి
శ్వాసతో చేసెను సవారి..
జగత్ అంతా చుట్టిన విహారి..
ధ్యాన యాత్రలో మోగించెను విజయభేరి..
అలుపెరగని శ్వాసహారి..
సేద తీరుతున్న శాకహారి..
బ్రహ్మర్షి పరమాత్మ పత్రి గారి
జీవితం ఆదర్శమే కదా...
అందరికీ మరి"



"ధ్యానం సర్వరోగనివారిణి
ధ్యానం సకలభోగకారిణి
ధ్యానం సకలసౌభాగ్యకారిణి
ధ్యానం సత్యజ్ఞానప్రసాదిని"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"కనిపించే ఈ దేహం "నేను" కాదు
కనిపించని ఆత్మే "నేను" అని
తెలియజేసేదే ఆత్మ సిద్ధాంతం"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"Every Man is Coal
before Meditation..and
Diamond after Meditation"
'Brahmarshi Pithamah Patriji'
PMC



"నీ స్థితి ఎలా ఉంటే..
నీ మతి అలా ఉంటుంది..
నీ మతి ఎలా ఉంటే..
నీ గతి అలా ఉంటుంది"
"బ్రహ్మర్షి పరమాత్మ పత్రీజీ"



"ఆత్మశక్తి ఉన్నవాడు
ఎంత పనినైనా అవలీలగా చేస్తాడు..
ఆత్మశక్తి లోపించినవాడు
చిన్న పని కూడా మేరు పర్వతం అంత
కష్టంగా భావిస్తాడు"
... బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"నేను మీ గురువును కాదు
నా మాట మీ గురువు కాదు
మీ శ్వాసే మీ గురువు"
బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



"వస్తు ప్రపంచంలో
"ధనం" ఉంటే అన్నీ వస్తాయి..
సృష్టి ప్రపంచంలో
"ధ్యానం" ఉంటే అన్నీ వస్తాయి"
"బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



PYRAMID SPIRITUAL SOCIETIES MOVEMENT
CONSCIOUSNESS
INDIA
BE A LIGHT UNTO YOURSELF
"మానవుడికి శిక్షణ ఇవ్వడానికి
ఆవిర్భవించిన సకల ప్రాణకోటి
అదే మానవుడు చేత శిక్షించబడుతుంది..
ఎప్పుడైతే ప్రతి జీవి
స్వేచ్ఛగా జీవించబడుతుందో..
అప్పుడే మానవుడికి శిక్షణ పూర్తి అయినట్లు..
ఈ చరాచర సృష్టిలో జీవించే ప్రతి జీవికి..
నూతన సంవత్సర శుభాకాంక్షలు..



ముఖారవిందానికి..
చిరునవ్వే ఆభరణం కావాలి..


తెలియంది తెలుసుకుంటే జ్ఞానం..
తెలిసింది దాచుకుంటే అజ్ఞానం...


PMC
"కోటీశ్వరులైనా..
యోగీశ్వరుల వద్దకు రావాల్సిందే.."
బ్రహ్మర్షి పత్రీజీ...


"నువ్వే నేను... నేనే నువ్వు"


మాధవ సేవే మానవ సేవ
మానవుడు అంటే శరీరం..
మాధవుడు అంటే ఆత్మ..
ఆత్మకు సేవ చేస్తే..
శరీరం లాభం పొందుతుంది..
కాబట్టి...,
"మాధవసేవే - మానవసేవ"
"బ్రహ్మర్షి పత్రీజీ"..



ఉన్నది ఒక్కటే ధ్యానం...
శ్వాస మీద ధ్యాస
బ్రహ్మర్షి పత్రీజీ



# సత్యం శివం సుందరం

ధ్యానం అంటే సత్యం...
జ్ఞానం అంటే శివం...
సేవ అంటే సుందరం..

పార్వతి అంటే సత్యం...
సరస్వతి అంటే శివం...
లక్ష్మి అంటే సుందరం...

ధ్యానం (పార్వతి) ద్వారా జ్ఞానం (సరస్వతి)
జ్ఞానం (సరస్వతి) ద్వారా ముక్తి(సేవ(లక్ష్మి)

"బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



**కట్టే - కొట్టే - తెచ్చే**


"వారధి కట్టి... రావణుడిని కొట్టి.. సీతను తేవాలి"


ఇది "రామాయణం.."

**"వారధి (శరీరాన్ని) కట్టి**
**మనసు (రావణుడు) ను కొట్టి**
**సీత (విశ్వశక్తి) ని తేవాలి"**

ఇది "ధ్యానాయణం"


"బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"



ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస
"సరికాని ధ్యానాలు ఎన్ని ఉన్నా
సరియైన ధ్యానం ఒక్కటే..
అదే "శ్వాస మీద ధ్యాస" ధ్యానం"



"East or West
Pyramid Master is the best"
"Patriji"



PMC
ENGLISH
"Every man is COAL before Meditation
and DIAMOND after Meditation.."
.... Patriji


మట్టితో చేసిన వినాయకుడిని
మనింటిలో ప్రతిష్టించుకుందాం...
పర్యావరణాన్ని కాపాడుకుందాం...
వినాయకుడు అందించే జ్ఞానాన్ని...
మన మదిలో నిక్షిప్తం చేద్దాం...
మన మస్తిష్కంలో ఉన్న
ఆలోచనలను శుద్ధి చేద్దాం...




MBBS
Bachelor of Meditation..
Bachelor of Spirituality..
"Patriji"


స్వీయ కళ్యాణమే... లోక కల్యాణం
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
పితృవాక్య పరిపాలన, ఏకపత్నీవ్రతుడు, రామరాజ్యం,
రాక్షస సంహారంతో "ధర్మానికి" ప్రతీక "శ్రీరాముడు"
18 జన్మలు ధ్యానం చేసి జన్మ తీసుకున్న
ప్రకృతి పుత్రిక "ధ్యానానికి" ప్రతీక "సీతాదేవి"
పవన పుత్రుడు, శ్వాస పుత్రుడు,
ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అనే
"ధ్యాన విధానానికి" ప్రతీక "హనుమంతుడు"
ఆత్మ వెంటే బుద్ధి ఉంటుంది..
"ఆత్మారాముడు" అయిన అన్న వెంట
లక్ష్మణుడు ఎల్లప్పుడూ ఉంటాడు కాబట్టి
"బుద్ధికి" ప్రతీక "లక్ష్మణుడు"
డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ


"నువ్వు పేదవాడిగా
నేర్చుకోవలసిన పాఠాలు నేర్చుకోకపోతే..
మరలా అదే విధంగా పేదవాడిగా
జన్మ తీసుకోవలసి వస్తుంది"
"బ్రహ్మర్షి పితామహా పత్రీజీ"


"అస్తమించని ఆత్మసామ్రాజ్యంలో..
నిత్యం జ్ఞాన వెలుగులను పంచే
ధ్యాన సూరీడు..
"పరమాత్మ" పత్రీజీ"
"బ్రహ్మర్షి "పరమాత్మ" పత్రీజీ"

ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస

డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



## జ్ఞానం పెరగాలంటే...?సాధన కుదరాలంటే..?

1. "శరీరం నేను" అనుకుంటూ ప్రపంచంలో జీవిస్తూ..కోరికలు,సంకల్పాలు ఏర్పరచుకోవడం వలన సాధన సమయంలో మనసే అడ్డుపడుతుంది..
కాబట్టి దేహ భ్రాంతి వీడాలి..
2. "నేను ఆత్మను" అనే భావనలో ఎప్పుడూ ధ్యానం చెయ్యాలి..
3. తెలుసుకున్న ఆత్మజ్ఞానాన్ని కూడా సాధనా సమయంలో మరచిపోవాలి..నిశ్చలంగా "ఈ సృష్టి అంతా నిండి ఉన్న చైతన్యాన్ని నేను" అనే భావనతో సాధన చెయ్యాలి..అప్పుడే సాధన కుదురుతుంది..


ఆదిశంకరాచార్యుల వారు





4. ఆత్మ తత్వాన్ని అర్దం చేసుకుంటూ మనకు పూర్ణ జ్ఞానం కలిగినపుడు అందరిలో ఆత్మను చూస్తాము..అప్పుడే, మనలో అహంకారం నశిస్తుంది..అప్పుడే మనసు నశించి ఆత్మలో లయమవుతుంది..దీనినే "మనోలయం" అంటారు


"మనసు ఉంటే అజ్ఞాని..ఆత్మతో ఉంటే ఆత్మజ్ఞాని"


"ఈ భయ సహిత ప్రపంచానికి...
అభయ హస్తం అందించడమే
పితామహుడి లక్ష్యం..."





"ఒక గీత పక్కన పెద్ద గీత గీస్తే..
మొదటి గీత చిన్నదవుతుంది..
అలాగే,
సమస్య కంటే ఎక్కువ ధ్యానం చేస్తే..
సమస్య చిన్నదవుతుంది..
సాధన పెంచితే....
సమస్యే లేకుండా పోతుంది"
డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ



స్వీయ కళ్యాణమే... లోక కళ్యాణం
డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
"ఈరోజు వాయుపుత్రుడు పుట్టినరోజు..
శ్వాసపుత్రుడు పుట్టినరోజు..
వాయుపుత్రుడు అందించిన ధ్యానం మనం చేస్తున్నాం..
మనమందరం వాయుపుత్రులం..శ్వాసపుత్రులం..
అంతకన్నా కావల్సింది ఏముంటుంది..
ప్రతి ఒక్కరూ వాయుపుత్రుడు కావాలి..
ఆ వాయిపుత్రుడే మనకు ఆదర్శం..
తల్లిదండ్రులు జన్మనిస్తారు..అది మొదటి జన్మ..
అప్పుడు తెలియదు మనకు వాయుపుత్రులు కావడం..
మధ్యలో తెలుస్తుంది.. అప్పుడు వాయుపుత్రులు అవుతాం..
పవన పుత్రులు అవుతాము.. అది రెండవ జన్మ..
దివ్యత్వం వస్తుంది అప్పుడు..
ప్రతి మనిషి చనిపోయేలోగా, దివ్యత్వం సంపాదించుకోవాలి.."
హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా
డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ సందేశం
పిరమిడ్ వ్యాలీ... బెంగళూరు
16-04-2022... శనివారం



"కర్తవ్యం మీద ధ్యాస..కర్మయోగం..
శాస్త్రీయ దృక్పథం మీద ధ్యాస..విజ్ఞాన యోగం..
ఆత్మవిశ్వాసం మీద ధ్యాస..ప్రగతి యోగం..
అహింస మీద ధ్యాస..కరుణ యోగం..
మాట మీద ధ్యాస..బుద్ధి యోగం..
శ్వాస మీద ధ్యాస..ధ్యాన యోగం.."
"బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"


" We are not human beings
how to have spiritual experiences..
We are spiritual beings
how to have human beings..."
"Dr. Brahmarshi Pithamah Patriji"
Pixiz



ఉగాది సంబరాలు ౨వ రోజు
డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస...శ్వాసానుసంధానం..
ధ్యానం ద్వారా చిత్తవృత్తి నిరోధం జరుగుతుంది..
తద్వారా నాడీమండల శుద్ధి జరుగుతుంది...
తద్వారా విశ్వశక్తి ఆవాహం... దివ్యచక్షువు ఉత్తేజం...
ఆ దివ్యచక్షువు కోసమే మన ప్రయాస అంతా...
మన బ్రతుకు దివ్యంగా కావాలంటే ....
దివ్యచక్షువు కావాలి.. నాలుగు చక్షువులు ఉన్నాయి..
చర్మచక్షువు, మనోచక్షువు, దివ్యచక్షువు, జ్ఞాన చక్షువు.
ర్మచక్షువు మూస్తే..మనోచక్షువు తెరుచుకుంటుంది.
నోచక్షువు మూస్తే, దివ్యచక్షువు తెరుచుకుంటుంది.
దివ్యచక్షువు అనంతరం జ్ఞానచక్షువు వస్తుంది.
ధ్యానం ద్వారా జ్ఞానం.. జ్ఞానం ద్వారా ముక్తి..
అందరూ ధ్యానం చేసి, జ్ఞానం పొంది...
జ్ఞాన చక్షువుతో వెలగాలి.. ప్రతీదీ జ్ఞానంతో చేయాలి..
జ్ఞానవంతంగా వెలగాలి మన జీవితమంతా..
ఆ విధమైన జ్ఞానం పొందడానికే ధ్యానం...
మనమంతా ధ్యానులం.. మనమంతా అఖండమైన ధ్యానులం..
"ప్రపంచాన్నంతా ధ్యానమయం చేస్తున్నాం..అదే మన దీక్ష"
శ్రీ వశిష్ఠ గౌతమీ పిరమిడ్ ధ్యాన మహా క్షేత్రం
పేరవరం......రాజమండ్రి
తూర్పు గోదావరి జిల్లా....ఆంధ్ర ప్రదేశ్
తేదీ: ౨౮-౦౩-౨౦౨౨.....సోమవారం



డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
దివ్య మార్గదర్శకత్వంలో
శ్రీ వశిష్ఠ గౌతమీ పిరమిడ్ ధ్యాన మహా క్షేత్రం
ఉగాది ధ్యాన,జ్ఞాన యజ్ఞం - ౧...5వ రోజు
"స్వీయ కళ్యాణం ద్వారా లోక కల్యాణం"
"పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్
అత్యద్భుతమైన మూమెంట్
ఇంతమంది ధ్యానులు ఉన్న మూమెంట్ ఇంకొకటి లేదు
ఇన్ని వేల మంది ప్రాతఃకాల ధ్యానం చేయడం విశేషం
స్వీయ కళ్యాణం కోసం ధ్యానం..
సీయ కళ్యాణం ద్వారా లోక కల్యాణం
స్వీయ కళ్యాణం అంటే మనం బాగుంటాం
లోకకళ్యాణం అంటే మన చుట్టూ ఉన్నవారు బాగుంటారు
మనల్ని చూసి అందరూ నేర్చుకుంటారు
ఏది మనల్ని చూసి నేర్చుకోవాలో
అది మనం చేయాలి
మనకోసం మనం చేస్తాం
అది అందరి కోసం ఉపయోగపడుతుంది
అందరికీ మంచి,చెడు ఒకటే
మనకు మంచి అయినది అందరికీ మంచి అవుతుంది
మనకు మంచి చేసుకోవడం స్వీయ కళ్యాణం
అందరికీ మంచి చేయడం లోకకళ్యాణం
"స్వీయ కళ్యాణం ద్వారా లోక కల్యాణం"
ఇది పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ స్లోగన్
మన మనసు,శరీరాన్ని చక్కదిద్దుకోవడం ద్వారా
ఇతరుల మనసు,శరీరాలను కూడా చక్కదిద్దుతాం
ప్రతిరోజు మూడు గంటలు స్వీయ కళ్యాణం (ధ్యానం)లో ఉండాలి
"లోకా సమస్తా సుఖినోభవంతు"
31-03-2022...గురువారం



ధ్యానం జిందాబాద్ స్వాధ్యాయం జిందాబాద్ సజ్జన సాంగత్యం జిందాబాద్
ఉగాది సంబరాలు 4వ రోజు
డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
"ధ్యానం చేస్తే శక్తి వస్తుంది...
ఎక్కడి నుండి వస్తుంది? మన లోపలనుండి వస్తుంది..
ఎంత వస్తుంది? ఎంతైనా వస్తుంది...
ఎంత శక్తి ఉంది లోపల? అనంతమైన శక్తి ఉంది లోపల..
తీసుకున్న వారికి తీసుకున్నంత....
చేసుకున్న వారికి చేసుకున్నంత...
రోగాలు, బాధలు అన్నీ పోతాయి...
ఏ దుఃఖము ఉండదు.. అంతా ఆనందమే ఆ శక్తి ముందర..
ధ్యానం యొక్క ధ్యేయం "విశ్వశక్తిని లోపలికి తీసుకోవడం"
విశ్వశక్తి లోపలికి వస్తుంటే, ఆయుష్షు పెరుగుతుంది..
ఆ శక్తికి కొదవలేదు... విశ్వమయ ప్రాణ శక్తి అది..
విశ్వ మంత్రం ఉంది అది..
దానిని మనం ధ్యానంలో తీసుకొని..
శక్తి వంతంగా బయటికి వస్తాం..
ధ్యానం, స్వాధ్యాయం, సజ్జనసాంగత్యం త్రిరత్నాలు
ఒక మనిషి ఇంకొక మనిషిని కలిసినప్పుడు..
ఆ మనిషి సజ్జనుడు అయితే సజ్జనసాంగత్యం చేయాలి..
దుర్జనుడు అయితే అలా వదిలి పెట్టెయ్యాలి..
దుర్జన సాంగత్యం చేయకూడదు..
ఒక్కరిమే ఉన్నప్పుడు స్వాధ్యాయం చేయాలి..
డీనామేరియం "సీతా" న్యూటన్ గారి "అంతర్యానం"
"పరమయోగి కబీరు"
"Rukmini and the turning of the time"
వంటి పుస్తకాలు ఇతోధికంగా చదవాలి..
ధ్యానం చేస్తూ...స్వాధ్యాయం చేస్తూ..
నిరంతరం సజ్జన సాంగత్యం జరుపుతూ ఉండాలి
వశిష్ఠ గౌతమీ పిరమిడ్ ధ్యాన మహా క్షేత్రం




ఉగాది సంబరాలు ౩వ రోజు
డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ
ధ్యానం జీవితానికి అందాన్నిస్తుంది..
ధ్యానం లేని జీవితానికి అందం.. లేదు ఆనందం లేదు..
అంతా ఎడారిలా మిగిలిపోతుంది..
ధ్యానం ఉన్న జీవితానికి
అందం ఆనందం రెండూ ఉంటాయి..
అందం అంటే పూలు.. ఆనందం అంటే ఫలం..
పూలు అనే అందం ద్వారా
ఫలం అనే ఆనందం వస్తుంది..
ఆ పూలు, ఫలం ఉన్న చెట్టే అందం..ఆనందం..
300పూలు.....600కాయలు కావాలి..
అదే బ్రతుకంటే.. అందరం చక్కగా ధ్యానం చేయాలి..
ధ్యానం చేస్తూనే పోవాలి అందరం ఫైనల్ గా..
హాయిగా పోవాలి .. నిర్భయంగా పోవాలి...
చావుకే సన్నాహాలు చేస్తూ చావాలి...
చావు అనేది కొత్త జీవితానికి నాంది..
ఎంతో ఉత్సాహంతో వెళ్ళాలి.. భయపడే విషయమే కాదు..
కుచించుకుపోయే విషయం అంతకన్నా కాదు..
స్వాగతించాల్సిన విషయం..
అలా హాయిగా వెళ్లిపోవాలి..అందుకే జ్ఞానం
చావు కోసమే ధ్యానం.. హాయిగా చావడం కోసమే ధ్యానం...
నేనెప్పుడూ చావు కోసం ఆలోచించలేదు..
అదే నా యొక్క ఆత్మజ్ఞానానికి తార్కాణం..
ధ్యానంలో ఉండడం అంటే, చావులో ఉండడమే"
"ధ్యానం చేస్తే అందం..ఆనందం రెండూ ఉంటాయి"
శ్రీ వశిష్ట గౌతమీ పిరమిడ్ ధ్యాన మహా క్షేత్రం
పేరవరం..రాజమండ్రి...29-03-2022.......... మంగళవారం


"రాబోయే
పది సంవత్సరాలలో
ప్రపంచమంతా
శాకాహారమయం
కాబోతుంది.."
15-04-2022..శుక్రవారం
Dr. Patriji's
"గుడ్ ఫ్రైడే" సందేశం
పిరమిడ్ వ్యాలీ.. బెంగళూరు


"బ్రహ్మజ్ఞానిపై ఈ సృష్టిలో
ఏ బలము పనిచేయలేదు"
"శ్రీ శంకరాచార్యులవారు"



ధ్యానం సర్వరోగ నివారిణి
ధ్యానం సకలభోగకారిణి
ధ్యానం సత్యజ్ఞానప్రసాదిని
"జగద్గురు" పత్రీజీ


"ప్రపంచానికి అభయం పిరమిడ్ ధ్యానం"
"ప్రపంచానికి భయరహితంగా
ఎలా జీవించాలో చూపిస్తున్నాం మనం..
అలా చూపించడం కోసమే పుట్టాం..
గాజులు తొడుక్కొని
ఇంట్లో కూర్చోవడం కోసం మనం పుట్టలేదు..
మిగతా ప్రపంచాన్ని
'కరోనా" ఎందుకు వణికిస్తుందంటే
వాళ్ళు మాంసం తింటున్నారు..
కనుక వాళ్ళు కూడా
నరక యాతన పడవలసిన అవసరం ఉంది..
మనం శాకాహారులం.. ధ్యానులం.. అహింసాయుతులం..
మనం ఇలా జీవిస్తాం.. వాళ్ళు అలా జీవిస్తారు..
ఈ వ్యత్యాసం చూపించడం కోసమే
మనమంతా ఉన్నాం"
"డా.. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ"